

మునగనూర్‌లో షీ టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ

మునగనూర్‌లో షీ టాయిలెట్స్ ప్రారంభం

హయత్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ టాయిలెట్స్ డేను పురస్కరించుకుని మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ షీ టాయిలెట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. బహిరంగ మలమూత్ర విసర్జనను బహిష్కరించాలని కోరారు. మహిళలను ఆత్మగౌరవంతో ఉంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. త్వరలో మున్సిపాలిటీలో మరిన్ని బయోటాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటి కమిషనర్ అమరేందర్‌రెడ్డి, దోమలపల్లి అంజయ్య, నక్క శ్రీనివాస్‌గౌడ్, వాసుతో పాటు పలువురు పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19 (ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్‌కు చెందిన సాయిబాబా భక్తులు జనార్ధన్‌రావు, సురేష్‌చంద్ర, గీత పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ సంతోష్‌నగర్ కాలనీలోని 25 లెప్రసీ వ్యాధిగ్రస్త కుటుంబాలకు నిత్యావసర సరుకులను మంగళవారం అందజేశారు. స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేష్ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లెప్రసీ వ్యాధిగ్రస్తుల సమస్యలను గుర్తించి తాము నిత్యావసరాలను పంపిణీ చేశామని, వారికి సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడు తాము ముందుంటామని అన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న సాయిబాబా భక్తులు



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

వైభవంగా ఈదమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం

మన్సూరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ హనుమా నగర్‌లోని శ్రీ ఈదమ్మ మాత ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమంతో పాటు అమ్మవారికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ, చుక్కయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మధు, కార్తీక్, విజయ్, సంజీవ్, విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు ఉన్నారు.

గుడిలోలో మతిస్థిమితం లేని వ్యక్తి ప్రార్థన

మన్సూరాబాద్, నవం బరు 19 (ఆంధ్ర జ్యోతి): నాగోల్ డివిజన్ బండ్లగూడ ధనలక్ష్మీనగర్ కాలనీలోని అమ్మవారి ఆలయంలో మంగళవారం మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ప్రార్థన చేశాడంటూ స్థానిక అయ్యప్ప స్వామి మాలధారులు అతడిని అడ్డుకున్నారు. అతడితో పాటు ఆలయానికి వచ్చిన మరో వ్యక్తి అయ్యప్ప మాలధారణలో ఉన్నాడు. ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. అయితే, ఇవన్నీ వదంతులేనని, ఎవరూ నమ్మొద్దని నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) సూర్యానాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆలయంలో ప్రార్థనలు చేశాడని అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని పూర్తి వివరాలు సేకరించి ఓ ప్రకటన విడుదల చేశారు. తన స్నేహితుడు ఆలయం వద్దకు వెళ్దామని చెప్పడంతో సదరు వ్యక్తి వచ్చాడని, అతను ఎలాంటి ప్రార్థనలు చేయలేదని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు. వీరికి ఎలాంటి నేర చరిత్ర కూడా లేదని, అయితే, ప్రార్థనలు చేశాడని ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి మానసిక పరిస్థితి బాగోకపోవడంతో అప్పుడప్పుడు విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడని అన్నారు.

వికలాంగులకు రూ. 6 వేల పింఛన్ ఇవ్వాలి

●హైదరాబాద్ కలెక్టర్‌కు వీహెచ్‌పీఎస్ వినతి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వికలాంగులకు రూ. 6 వేల పింఛన్‌ను అమలు చేయాలని కోరుతూ మంగవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులకు రూ. 4 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ నెల 26లోగా రూ. 6 వేల పింఛన్ ఇవ్వకపోతే మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఇందిర పార్కు వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భద్రయ్య, మల్లేష్, వహీద్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటగాంధీ

టీడీపీకి పూర్వవైభవం తెచ్చేందుకు ఐక్యంగా కృషి చేయాలి

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు19(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా శ్రమించాలని టీటీడీపీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు యలమంచిలి వెంకటగాంధీ పిలుపునిచ్చారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతంపై చర్చించేందుకు దిల్‌సుఖ్‌నగర్‌లో ఎల్‌బీనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీని వేగవంతంగా ముందుకు తీసుకుపోయేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. అనంతరం వెంకటగాంధీ మాట్లాడుతూ ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటికి టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని, వారందర్ని ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు సురేష్‌నాయుడు, కృష్ణవేణి, మురళీధర్, గద్దె విజయ్‌నేత, బేగా రవి, వెలగపూడి చంద్రశేఖర్, గిరియాదవ్, భిక్షపతి, మల్లేష్‌యాదవ్, రవిచౌదరి, కోడేటి సురేష్, మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంబంధిత మరమ్మత్తు పనుల కారణంగా బుధవారం 11కేవీ శంకర్‌నగర్, గడ్డిఅన్నారం, తిరుమల హిల్స్ ఫీడర్ల పరిధిలో బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అలాగే, ప్లాంట్ ప్రొటెక్షన్, ఏబీ కాలనీ, శివగంగ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో..

సంతోష్‌నగర్: సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని 11కేవీ మోర్, శారదనగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు సరఫరా ఉండదని డీఈ తెలిపారు. 11 కేవీ లక్ష్మీగణపతి ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ అల్కాపురి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

డిస్పోజబుల్ గ్లాస్‌ల గోదాములో అగ్నిప్రమాదం

●మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఘటన ● పేరుకుపోయిన చెత్తే ప్రమాదానికి కారణం

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో డిస్పోజబుల్ గ్లాస్‌లను నిల్వ చేసే గోడౌన్‌లో మంగళ వారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. చాదర్‌ఘాట్ ఎస్‌ఐ భరత్ కథనం ప్రకారం... మలక్‌పేట మార్కెట్ వెనుక వైపు నాలుగు షాపుల్లో ప్రైమ్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఉన్న డిస్పోజబుల్ గ్లాస్ గోడౌన్ నుంచి దట్టమైన పొగ వస్తుండగా గుర్తించిన స్థానికులు చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వడంతో మలక్‌పేట అగ్నిమాపక కేంద్రం నుంచి మూడు ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపు చేశాయి. అగ్నిప్రమాదం జరిగిన నాలుగు షాపులకు వ్యాపారులు చేరుకుని మంటలను అదుపు చేయడంలో సహకరించారు. అప్పటికే గోడౌన్‌లో నిల్వ డిస్పోజబుల్ గ్లాసుల్లో ఎక్కువ శాతం కాలి బూడిదయ్యాయి. ఘటనా స్థలాన్ని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ షణ్ముఖరావు, మలక్‌పేట ఫైర్ ఆఫీసర్ ప్రేంకుమార్, ఇన్‌చార్జి ఆఫీసర్ అంజిరెడ్డి పరిశీలించి అగ్నిప్రమాదానికి కారణాలపై ఆరా తీశారు.



గోడౌన్‌లో మంటలు, మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

షార్ట్ సర్క్యూట్ కాదు

అగ్నిప్రమాదానికి గోడౌన్ ముందున్న చెత్తకు నిప్పు అంటుకుని మంటలు గోడౌన్‌లోకి వ్యాపించినట్లు అసిస్టెంట్ డి స్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ షణ్ముఖరావుతో కూడిన బృందం గుర్తించింది. మొదట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని భావించారు. అయితే, గోడౌన్ నిర్వాహకుడు రాజేష్ ప్రతి రోజూ మాదిరిగానే మెయిన్ ప్యానల్ స్విచ్‌లను పూర్తిగా ఆర్పి వేసినట్లు తెలిపాడు. ఈనేపథ్యంలో ప్రమాదానికి కారణంగా షార్ట్ సర్క్యూట్ కాదని నిర్ధారణకు వచ్చారు.

మలక్‌పేట ఏసీపీ సందర్శన

అగ్నిప్రమాద స్థలాన్ని మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్ సందర్శించారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ఎం.మధు, ఎస్‌ఐ భరత్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిప్రమాదానికి కారణాలపై ఆరా తీశారు. సుమారు రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెత్త కాంట్రాక్టర్‌పై చర్యలకు చైర్‌పర్సన్ ఆదేశాలు

మలక్‌పేట మార్కెట్‌లోని డిస్పోజబుల్ గ్లాసులను నిల్వ చేసే గోడౌన్‌లో అగ్నిప్రమాదానికి పేరుకుపోయిన చెత్తకుప్పలే కారణమని, దాటి ద్వారా మంటలంటుకుని అగ్నిప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో అందుకు కారకుడైన చెత్త కాంట్రాక్టర్‌పై చర్యలకు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చెకొలేకర్ లక్ష్మి ఆదేశించారు. చైర్‌పర్సన్ చెకొలేకర్ లక్ష్మి, పలువురు డైరెక్టర్లు అగ్నిప్రమాదం విషయం తెలిసి ఉదయం 10 గంటల ప్రాంతంలో ఘటన జరిగిన గోడౌన్‌ను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. చైర్‌పర్సన్ వెంట వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు ప్రత్యూష, షకీల్, కిషన్‌సింగ్, దుగ్గు జగదీష్, సాయిరాం, శివాజీ, అశోక్, కృష్ణ, రామారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్‌తో పాటు ఎస్‌జీఎస్ దామోదర్, గ్రేడ్-1 కార్యదర్శి చిలుక నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

రేవంత్ హయాంలో ఇందిరమ్మ రాజ్యం తథ్యం

●ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడటం తథ్యమని, ప్రస్తుతం రాష్ట్రంలో ఆమె కలలు గన్న సంక్షేమ పాలన కొనసాగుతోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో మేయర్ పాల్గొన్నారు. ఇందిర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పారిజాతారెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆగమాగమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ సీఎం అయ్యాకే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్‌రెడ్డి, కందాడి శ్రీరాంరెడ్డి, బాల్‌నింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, నవారు మల్లారెడ్డి, భీమిడి చంద్రపాల్‌రెడ్డి, పర్వతి రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



బడంగ్‌పేట్‌లో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాతారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలో

దిల్‌సుఖ్‌నగర్: ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి గడ్డిఅన్నారం కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల వేణుయాదవ్ ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్, శశిధర్‌రెడ్డి, చంద్రయాదవ్, శశికళ, గోవర్ధన్, రవీందర్‌రెడ్డి, సునీల్‌బాబు, విజయ్ నవీన్, మూర్తి నివాళులర్పించారు.

తుర్కయంజాల్‌లో

హయత్‌నగర్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీపీసీ ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రావు, గుడ్ల తిరుమలేష్, గుడ్ల అర్జున్, ఎరుకలి రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంగమ్మ శివకుమార్

రెడ్డిబస్తీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి

చంపాపేట, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్‌లోని రెడ్డిబస్తీలో మంగళవారం కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీలో సీసీ రోడ్ల నిర్మాణ కోసం కృషి చేస్తానన్నారు. ఇంటింటికి వచ్చే ఆటోల్లో చెత్తను వేయాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే దుర్వాసన వెదజల్లి ప్రజలు అనారోగ్యం బారిన పడతారని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ జవాన్ నర్సింహ, ఎస్ఎఫ్ఏ సురేష్, నాయకులు యోగిరాజ్, బస్తీవాసులు తిరుపత్‌రెడ్డి, మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ అనుకూల శానిటరీ నాప్‌కిన్ దహన యంత్రం

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంపుర-1లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్ర జ్యోతి): పర్యావరణ అనుకూల శానిటరీ నాప్‌కిన్ దహన యంత్రాన్ని చాదర్‌ఘాట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంపుర-1లో మంగవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రుతు క్రమ ఆరోగ్యం, పరిశుభ్రతను పరిష్కరించడంలో, పీరియడ్స్ చుట్టూ ఉన్న కళంకాన్ని తొలగించే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంపుర-1లో యంగిస్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఈ దేశ భవిష్యత్తు ప్రకాశవంతమైన రేపటి నిర్మాతలు అని కొనియాడారు. ఒకే మన స్తత్వం, ఒకే పాఠశాల, ఒకే విప్లవం, బహిష్టు పరిశుభ్రత అనేది సహజమైన ప్రక్రియ అని వివరించారు. తెలంగాణ స్టేట్ ఇన్నో వేషన్ సెల్ సహకారంతో అల్టిమెట్రిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తన సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్ట్ నిర్వహిస్తుంది. సురక్షితమైన రుతుక్రమ వ్యర్థాలను ప్రోత్సహించడానికి హైదరాబాద్ జిల్లాలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో, రంగారెడ్డి జిల్లాలోని మరో ఐదు పాఠశాలల్లో ఇన్సినిరేటర్లను ఏర్పాటు చేస్తుంది. కార్యక్రమంలో యంగిస్థాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎల్లమటి అరుణ్ డానియల్‌కుమార్, డైరెక్టర్ అల్‌టి, మెట్రిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి సీఎస్ఆర్ చైర్ పర్సన్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

'బయో అగ్రి-2024' సమావేశాలు ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19(ఆంధ్ర జ్యోతి): బయో అగ్రి ఇన్‌పుట్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (బీఐపీఏ) "బయో అగ్రి-2024" 4వ సమావేశాలు నగర శివారులోని రామోజీ ఫిల్మ్‌సిటీలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు బీఐపీఏ ప్రెసిడెంట్ డాక్టర్ కేఆర్‌కే రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశాల్లో భారత్‌తో పాటు యూఎస్ఏ, ఇతర దేశాలలోని అగ్రి ఇన్‌పుట్ పరిశ్రమ నుంచి 250 మంది ప్రతినిధులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. 35 స్పీకర్ సెషన్‌లతో పాటు ప్యానల్ చర్చలు ఉంటాయన్నారు. సమావేశంలో మొదటి రోజు వాతావరణ మార్పుల యుగంలో వ్యవసాయ పరివర్తనకు నేల, నీటి నిర్వహణ పరిష్కారాలు అనే అంశంపై కావేరీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్‌రావు మాట్లాడారు. తక్కువ వనరులతో ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని పరిశ్రమలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వరి పంటలో వైవిధ్యభరితమైనా మార్పులతో దిగుబడి పెరిగిందని, దీంతో దేశంలోనే అత్యధిక ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా నిలిచిందన్నారు. గ్లోబల్ బయోఆగ్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకులు డాక్టర్ రోజర్ త్రిపాఠి మాట్లాడుతూ బయోలాజికల్స్ తదుపరి వ్యవసాయ సాంకేతిక విప్లవం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఐపీఏ కార్యదర్శి డాక్టర్ డీఆర్. వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాలను ప్రారంభిస్తున్న అతిథులు

కుర్మగూడలో విద్యుత్ సరఫరాలో సమస్యలను పరిష్కరించండి

●ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): చావునీ డివిజన్‌లోని కుర్మగూడలో విద్యుత్ సరఫరా లో జరుగుతున్న అంతరాయం నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. మంగళవారం ఆయన చంచల్‌గూడ విద్యుత్ ఏడీఈ శోభన్‌బాబు, ఏఈ సోహెల్ పాషాతో కలిసి చావునీ డివిజన్‌లోని కుర్మగూడలో పర్యటించారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులతో పాటు లోవోల్టేజీ సమస్యలతో గృహోపకరణాలు కాలిపోతున్నాయని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశా రు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న లోపాలను సరిచేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు అవస రమైతే పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను తట్టుకోడానికి వీలుగా మరో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.

24న ప్రథమ వార్షికోత్సవం

మన్సూరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 24న ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేస్తారని ఆయన పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు పోరాడతాం

ఎల్‌బీనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, లేకపోతే తమ పోరాటాలను ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ సంఘం అధ్యక్షుడు జె.యాదమ్మ, ప్రధానకార్యదర్శి ఎం.మద్దిలేటి ఆధ్వర్యంలో మంగళవారం సరూర్‌నగర్‌లోని సర్కిల్ కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులను పర్మినెంట్ చేసే వరకు రూ.24వేల కనీస వేతనం ఇవ్వాలని, 60ఏళ్లు దాటిన కార్మికులందరికీ రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ కింద రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వారంలో ఒక రోజు ఉద్యోగానికి రాని కార్మికులకు ఆ రోజుతో పాటు వీక్లీఆఫ్ కూడా వేతనం కట్ చేయడం సరికాదన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు అందజేయగా, కార్మికుల సమస్యలను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్య క్రమంలో ఏఐటీయూసీ సభ్యులు రమావత్ సక్రూనాయక్, బోయపల్లి రాములు గౌడ్, కరుణాచారి, రవి, కృష్ణవేణి, కనకమ్మ, సీహెచ్ పద్మ, సావిత్రి, లక్ష్మి, శ్రీరాములు తదితరులు ఉన్నారు.



హయత్‌నగర్ డీసీకి వినతిపత్రం ఇస్తున్న జైపాల్ రెడ్డి తదితరులు

'సర్వే'ను పరిశీలించిన నోడల్ అధికారి

ఎల్‌బీనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్, ఎల్‌బీనగర్ నోడల్ అధికారి పంకజ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సరూర్‌నగర్ డివిజన్ హుడా కాలనీలో ఎన్యూమరేటర్లు చేస్తున్న ప్రాంతానికి నోడల్ అధికారి పంకజ ఆకస్మికంగా వెళ్లి సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ సుజాత, ఏరియా పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సరూర్‌నగర్‌లో సర్వే తీరును పరిశీలిస్తున్న ఎల్‌బీనగర్ నోడల్ అధికారి పంకజ

'సిల్వర్ డ్రాప్స్'లో ఉచిత కంటి పరీక్ష శిబిరం

సరూర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని సిల్వర్ డ్రాప్స్ హైస్కూల్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శాలివాహన, ఎంఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఎ.మహేందర్ రెడ్డి, సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల చైర్మన్ లయన్ జె.శ్రీనివాస్‌రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా దాదాపు 250 మంది చిన్నారులతో పాటు మరో 50 మంది తల్లిదండ్రులకు సైతం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 70 మంది విద్యార్థులకు శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో లయన్ గోవింద్‌రాజ్, లయన్ శ్రీనివాస్‌రెడ్డి,లయన్ మైఖేల్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఏఓ ప్రశాంత్ పాల్గొన్నారు.



అశ్వత్థ లక్ష్మీనారాయణ కల్యాణంలో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి దంపతులు, మునిపల్లె శ్రీనివాస్, రమేష్‌బాబు తదితరులు

ఘనంగా అశ్వత్థ లక్ష్మీనారాయణ కల్యాణోత్సవం

ఎల్‌బీనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురం డివిజన్‌లోని శ్రీరామకృష్ణాపురం పార్కులో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం అశ్వత్థ లక్ష్మీనారాయణ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్, సరూర్‌నగర్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్తీక మాస ప్రత్యేక పూజాదికాల్లో అమలక వృక్ష పూజ, గోపూజ నిర్వహించారు. అనంతరం అశ్వత్థ లక్ష్మీనారాయణ కల్యాణం కన్నుల పండువగా జరిగింది. బ్రహ్మశ్రీ శ్రీనివాస గురుమూర్తి ఆధ్వర్యంలో రావి చెట్టు-వేప చెట్టులను సాక్షాత్తు మహావిష్ణుమూర్తి, లక్ష్మి అమ్మవారి స్వరూపంగా భావిస్తూ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి దంపతులు, మునిపల్లె శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రమేష్ బాబు, కార్యదర్శి రామారావు, ఉదయభాను, ఆంజనేయ ప్రసాద్, శ్రవణ్, నీలిమ, రాధ, అన్నపూర్ణ, స్వప్న, అర్చన, రాణి, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలి

కొత్తపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ సూచించారు. మంగళవారం మన్సూరాబాద్ మండల ప్రాథమిక పాఠశాల నుండి 37 మంది చిన్నారులు ఎల్‌బీనగర్ ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని ట్రాఫిక్ చిల్డ్రన్స్ పార్కులో సందడి చేశారు. హీరోమోటో కార్ప్ సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, మనేజర్ సాదిక్, సిబ్బంది పార్కు గోడపై ఉన్న ట్రాఫిక్ నిబంధనల పోస్టర్లు, రోడ్ సేఫ్టీ సైన్స్ చూపుతూ టీటీఐ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ మనోహర్, హీరో మోటో కార్ప్ సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, మేనేజర్ సాదిక్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కవితారెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

●పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు యాదిరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19(ఆంధ్రజ్యోతి): సీపీఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో సీపీఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైనా యాదిరెడ్డి మాట్లాడుతూ, ఆవిర్భావ దినోత్సవం రోజున మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు. పార్టీ ప్రజా సంఘాలైనా ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళ సంఘాలు, ప్రజా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, నాగవల్లి యాదగిరి, భిక్షపతి, శ్రీనివాససాగర్, చందన, లక్ష్మి, పర్వతాలు, లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మీప్రియ, అన్నపూర్ణ, ప్రభాకర్, శేఖర్, నరేందర్, బాబు, లక్ష్మణ్, రామకృష్ణ, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రోకబడ్డీ పోటీలకు ఎంపికైన నాగోల్ పాఠశాల క్రీడాకారులతో పీఈటీలు

జాతీయ జూ. ప్రోకబడ్డీ పోటీలకు
నాగోల్ విద్యార్థుల ఎంపిక ఆనందకరం

●టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

మన్సూరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ స్థాయి జూనియర్ ప్రోకబడ్డీ క్రీడలో అర్హత సాధించడం ఆనందం కలిగిస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మధుయాష్కీ గౌడ్ అన్నారు. నాగోల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ప్రోకబడ్డీలో అర్హత సాధించడంతో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవితో మాట్లాడి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరింతగా రాణించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున అన్ని విధాలా సహా య, సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగా క్రీడల కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.